
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(2), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

# గురజాడ ముందుచూపు

**డా.నందవరం మృదుల**
అసోసియేట్ ప్రొఫెసర్ -తెలుగు విభాగాధిపతి
ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (అటానమస్) బేగంపేట -హైదరాబాద్

తన కాలం నాటి చరిత్రను కలం ద్వారా చిత్రించినవారు కవులైతే,వందేళ్ల కాలాన్ని ముందుగానే ఊహించి,తమ రచనల ద్వారా మార్గనిర్దేశం చేసినవారు మహాకవులవుతారు. ఇతిహాసాలు, పురాణాల ఇతివృత్తాలతో,ప్రబంధిక శైలిలో సాగిపోతున్న తెలుగు సాహిత్యాన్ని మానవుని మనసుకు, మానవుని జీవితానికి అతి దగ్గరగా తీసుకొచ్చిన మహాకవి-గురజాడ.ఆకాశపు దారుల వెంట అడావిడిగా వెళ్లిపోతున్న కవితా జగన్నాథరథ చక్రాలను,భూ మార్గం పట్టించి, భూకంపం పుట్టించిన మహాకవి శ్రీ శ్రీ కి పరమ గురువు మన గురజాడ.

అందుకే "అడవి డొంకల్లోకి వంతర్లోకి గతకల్లోకి కదలిపోతున్న తెలుగు సాహిత్య రథాన్ని కొత్త పాతల మేలు కలయికతో, మేలు దారి పట్టించిన మేటి సారథి,మహారథి గురజాడ మహాకవి- అని పురిపండా అప్పల స్వామి గారు అంటారు. ('నవతరానికి వెలుగు బాట'.తెలుగు అకాడమి.పుట:7) 1969 లో రాచమల్లు రామచంద్రా రెడ్డి గారు ఒక వ్యాసం రాస్తూ 'తెలుగు దేశాన్ని, తెలుగు సాహిత్యాన్ని, తెలుగు మనిషి సంస్కార స్థాయినీ కలయజూస్తే గురజాడ, భావాలలో అధిక భాగం ఇరవై ఒకటో శతాబ్దివేమోనని పిస్తుంది -అంత నూతనుడు గురజాడ".

( 'గురజాడ మనస్తత్వం లోని విపరీత ధోరణులు' తెలుగు అకాడమి.పుట:86) అంటారు.

'భావించడం నా ముచ్చట.ఆలోచనలు నా బలం' అని ఆయన రాసుకున్నట్లుగా ఈ సత్యాన్వేషణే ఆయనను మహాకవిగా నిలబెట్టాయి.సమాజము,సాహిత్యమూ రెండు పార్శ్వాలుగా వారి ఆలోచనా ధోరణి సాగింది.సాహిత్యం, సమాజం యొక్క ప్రతిఫలనం కాబట్టి,ఆ సమాజం సర్వసమగ్రంగా ఉండాలని, అది భవిష్యత్తరాలకు ఆదర్శవంతం కావాలని అభిలషించిన మహామనీషి గురజాడ. అంతేకాదు, ఆంగ్ల, సంస్కృత భాషలపై ఆయనకున్న పట్టు, శిల్పం,చిత్రకళ, సంగీతం, సాహిత్యం, నాట్యం, చరిత్ర మొదలైన అంశాలలో వారికి ఉన్న అభినివేశము - మనకు మార్గదర్శిని చేసింది. కందుకూరి వారి భావజాలం, గిడుగు వారి వ్యావహారిక భాషోద్యమం - ఈ రెండింటికి గురజాడ వారు లక్ష్య రచనలు చేసారు.వారి రచనలే కాక,వారు చేసిన ఉద్యోగాలు కూడా వారిని ప్రత్యేకంగా నిలబెట్టాయి.

## విద్యారంగం పై వారి అభిప్రాయాలు

గురజాడ అప్పారావు గారు,విజయ నగరం సంస్థానంలో ప్రాచీన లిపి పాఠకులు గానూ,మదరాసు విశ్వ విద్యాలయంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ లో సభ్యులుగా సేవలు అందించారు.ఈ కాలానికే ఆంగ్ల విద్య బాగా వేళ్లూనింది.విద్యారంగంలో ఒక విధమైన అవ్యవస్థ ఏర్పడింది.విద్యా వంతులైన వారు తమ మాతృభాషలు మరచిపోయారు. విద్యారంగంలో దేశీయులు వెనకపడి ఉండటానికి కర్జను దొర నివేదికను అందించామన్నారు.కలకత్తా, బొంబాయి, మద్రాసు యూనివర్సిటీలు ఏర్పడి, అప్పటికి 50 ఏళ్లు గడిచినా మార్పు రాలేదు.ఆ నివేదిక సారాన్ని శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం గారు తెలుపుతూ-


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(2), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in


1.ఆంగ్ల విద్యాభ్యాసం చేసిన దేశీయులు ఆధునిక పరిజ్ఞానాన్ని జీర్ణించుకోలేదు.స్వతంత్రంగా భావప్రకటన చేయలేకపోవడం.

2.ఆధునిక జ్ఞానాన్ని తోటి భారతీయులకు అందించటానికి తగిన దేశ భాషా జ్ఞాన పాటవం లేకపోవడం.

3.దేశభాషా గ్రంథాలు,సాంకేతిక పదజాలమూ లేకపోవడం.

మరి వీటికి పరిష్కారం ఏమిటి? అన్న విషయానికి గురజాడ వారు సూచించిన మార్గం ఏమిటంటే - "విద్యా విధానంలో మాతృభాషలకు తగినంత ప్రాధాన్యం కల్పించక పోవడం చేత ఈ విషయ పరిస్థితి ఏర్పడిందని తత్త్వజ్ఞులు గ్రహించారు.విద్యావంతులు అయిన దేశీయులు చదువు వచ్చి కూడా,మూగవారుగా పరిణమించిన దురవస్థ సిద్ధమయ్యింది.'-('విశ్వవిద్యాలయం లో గురజాడ కృషి' తెలుగు అకాడమి.పుటలు:15-16) ఈ దురవస్థ నేటికీ కొనసాగుతుంది.ఈ నివేదిక 1909 ఆ ప్రాంతంలో గురజాడ వారు సమర్పించారు.దాదాపు వందేళ్ల తరువాత 'జాతీయ విద్యావిధానం 2020'లో మాతృభాషలకు తగిన ప్రాధాన్యం కల్పించారు.ఆచరణకు ఆలస్యం కావొచ్చు.కాని, మన గురజాడ వారు మాతృభాషల అమలు ఆవశ్యకతను చాలా సూటిగా ఆనాడే చెప్పారు.

సమస్యను అధిగమించడానికి వారు సూచించిన మరొక అంశం -'దేశ భాషా వ్యాసరచనా శిక్షణావశ్యకత కలదని పరిష్కారం చెప్పారు.ఇక్కడ మరొక ప్రశ్న -ఎటువంటి భాషలో వ్యాసరచన చేయించాలనే తర్జనభర్జనలు ఆరంభమయ్యాయి.అనేక వాద ప్రతివాదనల తరువాత వ్యావహారిక భాషలో రాయొచ్చు అని తీర్మానం జరిగింది.'వ్యాసరచన' అనే అంశం ప్రత్యేక పాఠ్యాంశంగానూ,అదీ నిర్బంధంగానూ అందరూ అభ్యసించాలనే నియమం ఏర్పరచారు.పూర్వభాషావాదులు, వ్యావహారిక భాషావాదుల మధ్య చర్చలు సాగుతూనే క్రమ క్రమంగా వ్యావహారిక భాషా వాదం అమలుకు నోచుకుంది.1909 నుండి 1911వరకు ఈ పరిణామం జరిగింది.దాని ఫలితమే నేటి బోధన, ఉపన్యాసం, వ్యాసం,పరిశోధన,పత్రికలు మొదలైనవి. నేటి మన భాష మరింత సరళం వైపు ప్రయాణం చేస్తుంది. ('విశ్వవిద్యాలయంలో గురజాడ కృషి' తె.అ. పుట:16)

## రచనాశైలి పై వారి అభిప్రాయాలు

1897లో వచ్చిన 'కన్యాశుల్కం' నాటకంలో ప్రయోగించిన స్థానిక భాష, నేటి కథ,నవలల్లోని మాండలిక భాషావాదానికి పునాది వేసిందని చెప్పాలి.ఆనాటి పద్యనాటకాలకు భిన్నంగా సంభాషణలతో కూర్చిన వారి రచన , ఆనాటికి పెద్ద సాహసం.ఇతి వృత్తం అతి పెద్ద సాహసం అంతేకాదు గిరీశం,వెంకటేశం పాత్రల ద్వారా ఇంగ్లీషు చదువుల పర్యవసానం. స్త్రీల జీవితం, సామాజిక కట్టుబాట్లు మొదలైనవన్నీ ఆనాటి సమాజానికి సంధించిన ప్రశ్నలు.వాటికి నేటి సమాజంలో సమాధానాలు కోకొల్లలుగా దొరుకుతాయి.

'**దేవుడు చేసిన మనుషుల్లారా, మనుషులు చేసిన దేవుళ్లారా మీ పేరేమిటి**?అన్న కథ - భక్తి వెల్లువై పారుతున్న నేటి సమాజానికి చక్కగా అన్వయం అవుతుంది. '**దిద్దుబాటు**' కథలో 'విద్య నేర్చిన స్త్రీ రత్నం' అని గురజాడ విశదం చేసారు. కుటుంబాన్ని తీర్చిదిద్దుకోవడంలో చదువుకున్న స్త్రీ పాత్ర చాలా ప్రత్యేకమైనదని గురజాడ వారి అభిప్రాయం. దీనికి కూడా నేటి సమాజమే ఒక ఉదాహరణ.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(2), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**మెటిల్డా కథ** -స్త్రీ వ్యక్తిత్వాన్ని తెలియజేస్తూ వివాహ వ్యవస్థలో మార్పును కోరుకుంటుంది.గురజాడ వారు ఈ సమాజంలో స్త్రీల కన్నీటి గాథలకు కారణం నాకు తెలుసును. తిరిగి వివాహమాడకూడదనే నియమం, విడాకుల హక్కు లేని కారణం, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం, స్త్రీల కన్నీటి గాథలకు హేతువులు - అని ఆనాడే గురజాడ వారు పసిగట్టగలిగారు.అందుకు తగినట్లుగా నేటి స్త్రీలు విద్య, ఉద్యోగం,ఆర్థిక స్వాతంత్ర్యం సాధిస్తూ వారి జీవితాన్నికో పరమార్థం వెతుక్కుంటున్నారు.వివాహ వ్యవస్థలో మార్పు కోరుకుంటున్నారు కూడా.

**పూర్ణమ్మ కథ**ను విశ్లేషించినప్పుడు బాల్య వివాహాలు ఆత్మహత్యా సదృశాలని, ఇంకా చెప్పాలంటే హత్యా సదృశాలని మనం గుర్తించాలంటారు గురజాడ వారు.అప్పటి నుండి పూనుకుంటే గాని,గణనీయమైన మార్పు,ఈవిధమైన వివాహాలలో కనిపించలేదు. పుస్తక జ్ఞానమే కాని,వాస్తవజ్ఞానం లేని సంస్కర్తల గురించి 'సంస్కర్త హృదయం' లో వివరించారు.ఆదర్శం,వాస్తవంలో ఎలా ఉంటుందన్నది కూడా నేటి సమాజం తెలియజేస్తుంది.ఇది ఆనాడే రచయిత గుర్తించారు.

**కాసులు**' గేయంలో - ఏది అసలైన ప్రేమో,ఏది అసలైన ఆభరణమో తెలుపుతూ 'మగడు వేల్పన పాత మాటది-ప్రాణ మిత్రుడ నీకు ' అన్న వారి వాక్యాలు నేటి యువతరం ఋజువుచేస్తున్నాయి. **దేశమును ప్రేమించుమన్నా....** అన్న` దేశభక్తి గీతం'- ప్రపంచ గీతం.ప్రపంచంలో ఏ దేశస్థులైనా కల్పించవచ్చు.దేశ ప్రజలు ఎలా ఉంటే దేశం వృద్ధిలోకి వస్తుందో ఆ గీతంలో తెలిపారు.ప్రపంచమంతా 'ఒక దేశం'అనే భావన కలిగి ఉండాలన్నది ఆ గేయకాంక్ష. ఇంటర్నెట్ ద్వారా మనమంతా ఒక్క చోటే ఉండటం కూడా ఒక ఐకమత్యమే కదా!

రాగతాళబద్ధమైన వారి **నీలగిరి పాటలు** ఒక కొత్త ఒరవడి.

ఊటి చోద్యమేమి చెపుదు
నువిద వింటివే (పల్లవి)
సాటి యేది యూటి కెందు
స్వర్గమైన దీని క్రిందు(అను పల్లవి)

రాగము- పంతువరాళి
తాళము- రూపకము

చిత్తరువని చూడ జిత్తము గొంటివి!
చిత్తజునపరంజి - చిలుక యెవ్వతెవే

రాగము--శంకరాభరణము
తాళము--మిశ్రజాతి చాపు

సంప్రదాయ సంగీతంతో రూపొందించిన వీరి ప్రేమ గీతాలు,నేటి కాలానికి ఆదర్శమై చెన్నై చంద్రమా!మనసే చేజారి లాంటి సినీ ప్రేమ గీతాలకు మార్గం వేసి ఉండవచ్చు.ప్రాచీన బాణీలకు, ఆధునిక ప్రేమ గీతాలు రచించడం ఆయనకే చెల్లింది.భవిష్యత్ ప్రజల సంగీత రుచిని ఆయన ముందే గ్రహించారు.సుభద్ర, సత్యవ్రతి శతకము,మాటల మబ్బులు,మెరుపులు,పుష్పలావికలు,కోరుకొండ

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(2), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

మొదలైన ఖండ కావ్యాలను ప్రాచీన ఛందస్సుల్లోనే రచిస్తూనే ముత్యాలసరాలను కూర్చారు.ఈ కొత్త ఛందస్సుకు కారణం- ఆయనకు సంప్రదాయ ఛందస్సుపై ఉన్న గాఢమైన పట్టు.పిల్లల పాటలు,లఃగరెత్తుము మొదలైనవి సంగీత పరిజ్ఞానాన్ని తెలుపుతాయి.అంతేకాదు,గేయకవికి ఉండవలసిన లక్షణాలను కూడా ఆయన తెలిపారని మనం భావించవచ్చు.

వీరు భాష, భావం, వస్తువు, సమాజం మొదలైన అనేక విషయాలలో సంస్కరణలు తీసుకొచ్చినా వీరికి ఒక సంశయం ఉండనే ఉన్నది. ఈ దేశంలో అనేక సంఘ సంస్కరణలకు, విద్యా సంస్కరణలకు ప్రోత్సాహము, సహకారము తెల్లదొరల నుండి లభించినంతగా దేశీయ విద్యాధికుల నుండి లభించక పోవడం.ఇది ఆయన స్వానుభవంతో గ్రహించిన చేదు నిజం అని,రాచమల్లు రామచంద్రా రెడ్డి గారంటారు.నేటి సమాజంలో కూడా 'సంస్కరణలు' ఎన్ని అడ్డంకులను ఎదుర్కుంటున్నాయో మనకు తెలుసు.

'ఎల్ల లోకములొక్కయిల్లై
వర్ణభేదము లెల్ల కల్లై'

అనే వీరి ఆకాంక్షకు తగ్గట్టుగానే నేటి మన ఆధునిక సమాజం ప్రయాణం చేస్తుంది.

'మతము లన్నియు మాసిపోవును
జ్ఞానమొక్కటి నిలిచి వెలుగును...
మంచి చెడ్డలు మనుజులందున
ఎంచి చూడగ రెండె కులములు'-

అన్నట్లుగానే సమాజం, చాలా సహజంగా ప్రయాణం చేస్తుంది.కానీ అప్పుడప్పుడూ అడ్డుకునే శక్తులు ఎదురైనా, మళ్లీ ఈ మానవ సమాజం ద్వైతం నుండి అద్వైతం వరకు, అజ్ఞానం నుండి జ్ఞానం వైపుకు,చెడు నుండి మంచి వైపుకు ప్రయాణం చేస్తుంది.ఈ సమయంలో మనం కోరుకోవలసింది గురజాడ అడుగుజాడలే.

**ఈ విధంగా భాష లోనూ, భావం లోనూ ఆధునికతను సంతరించుకుని; వ్యక్తిత్వ పరంగా, సామాజికంగా ఎంతో ముందుగానే ఆలోచన చేసి; నాటి సమాజాన్ని నేటి సమాజాన్ని నడిపిన గురజాడ గారు మనకందరికీ మార్గదర్శి .**

''దేశం ఎంతగా పతనమై పోవాలో అంతగా పతనమైనప్పుడు,మానవతా విలువలు ఎంతగా దిగజారి పోవాలో అంతగా దిగజారినప్పుడు, తెలుగు భాష ఎంతగా భ్రష్టు పట్టిపోవాలో అంతగా భ్రష్టు పోయినప్పుడు పుట్టుకొచ్చాడీ మహానుభావుడు'' - అని గురజాడ వారి గురించి శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి గారు చెప్పిన వాక్యాలు అక్షర సత్యాలు.ఇప్పుడు మనమందరం గురజాడలుగా మారడమో లేదా గురజాడ మార్గం లో ప్రయాణం చేడమో తప్ప మరొక మార్గం లేదు

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :9.014(2025); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
( Fulfilled Suggests Parametres of UGC by IJMER)
Volume:14, Issue:8(2), August, 2025
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed : Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available : www.ijmer.in

**ఉపయుక్త గ్రంథ సూచి:**


1.ఆచార్య.ఎల్లూరి శివారెడ్డి (సంపా) మార్గదర్శి గురజాడ (గురజాడ 150 వ జయంతి ఉత్సవాల ప్రచురణలు) 2012 తెలుగు అకాడమి,హైదరాబాదు.

2.గురజాడ అప్పారావు.కన్యాశుల్కం.2003 ఋషి ప్రచురణలు. విజయవాడ

3.చలసాని ప్రసాద్.(కూర్పు)మన గురజాడ -శ్రీశ్రీ సాహిత్య సర్వస్వం -9.ముద్రణ 1988.విరసం ప్రచురణ

4.జి.ఎస్.చలం.గురజాడ దేశభక్తి గురించి (సంకలనం)2022.అభ్యుదయ రచయితల సంఘం.విజయనగరం జిల్లా.ఆంధ్రప్రదేశ్.

5.దేవులపల్లి ప్రభాకర రావు .మహాకవి గురజాడ జీవిత విశేషాలు (సాహిత్య సమీక్ష).1969.శివాజి ప్రెస్.సికింద్రాబాదు.

6.సెట్టి ఈశ్వర రావు (సం.పా) గురజాడ రచనలు - కథానికలు.1914.విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్.